RNI: TELTEL12215

https://youtube.com/@PrabhathasuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :192 EDITOR: CHERUKU UPENDAR, DATE : MONDAY 27 NOVEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 192 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : సోమవారం 27 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

### యూపీలో అదానీ గ్రూపునకు చెందిన

## గోదాంలో భారీ అగ్నిప్రమాదం



**ఉత్తరప్రదేశ్ - ప్రభాత సూర్యుడు:** ఉత్తరప్రదేశ్ లో అదానీ గ్రూపునకు చెందిన ఓ గోదాంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సహరన్ పూర్ లోని ఈ గోదాంలో ఫార్చ్యూన్, ఇతర బ్రాండ్ల వంట నూనె, నెయ్యి డబ్బాలు, పంచదార, పిండి, ఇతర నిత్యావసర సరుకులు భారీ స్థాయిలో నిల్వ ఉంచుతారు. ఇక్కడి నుంచి ఇతర

మిగతా 2లో

### తిరుమలకు

## ప్రధాని మోడీ



తిరుపతి- ప్రభాత సూర్యుడు

తిరుమల రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి 7.35 గంటలకు తిరుపతి ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఆయనకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అక్కడి నుంచి ప్రధాని రోడ్డు మార్గం గుండా తిరుమలలోని రచన అతిథి గృహానికి 8.25 గంటలకు చేరుకున్నారు. ఆయనకు టిటిడి అధికారులు ప్రత్యేక బస ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో తిరుమల, తిరుపతిని రెండు రోజులపాటు ఎస్‌పిజి కంట్రోల్‌కి తీసుకుంది. మూడు వేల మంది భద్రతా సిబ్బంది బందోబస్తు, అడుగడునా భద్రతా

మిగతా 2లో

# కేసీఆర్‌కు ... విశ్రాంతినిద్దాం..!

## తూప్రాన్, నిర్మల్ విజయ సంకల్ప్ సభల్లో ప్రధానమంత్రి మోడీ

ఆదిలాబాద్ - ప్రభాత సూర్యుడు

"రాష్ట్రంలో ప్రజా సంక్షేమం పట్టని ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ఇక విశ్రాంతి ఇద్దాం.. లిక్కర్ కుటుంబాన్ని జైల్‌కు పంపుదాం" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా తూప్రాన్, నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ సంకల్ప సభల్లో మోడీ ప్రసంగించారు. 'ప్రజలకు అందుబాటులో ఉండరు.. ప్రగతి భవన్, ఫాంహౌజ్‌కు పరిమితమైన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి అవసరం లేదు. ఆయన సేవలకు సెలవు ఇద్దాం. పదేండ్లలో కేసీఆర్ కనీసం సచివాలయానికి కూడా వెళ్లలేదు' అని మోడీ విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. స్కాంల

మిగతా 2లో



### ఎన్నికల విధుల్లో

## 2.5 లక్షల ఉద్యోగులు

### సీఈఓ వికాస్ రాజ్




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంల పరిశీలన పూర్తి అయిందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తెలిపారు. ఈనెల 29న పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేస్తామని వెల్లడించారు. ఈనెల 30న రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో హెూం ఓటింగ్ పూర్తయిందని 1,68,000 ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఇచ్చామన్నారు. 26,660 హెూం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈఓ వికాస్ రాజ్ తెలిపారు.ఎపిక్ కార్డ్స్ ప్రింటింగ్ పూర్తి అయిందని బిఎల్ఓ ద్వారా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 2290 అంది అభ్యర్థులు

మిగతా 2లో

### సుప్రీం కోర్టులో

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

సుప్రీం కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ హాజరయ్యారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము పలు అంశాలపై ప్రసంగించారు. అనంతరం రాష్ట్రపతి మొక్కలు నాటారు.




## డిసెంబర్ 2న అఖిలపక్ష సమావేశం

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

పార్లమెంట్ శీతాకాల సమావేశాల సంద ర్భంగా డిసెంబర్ 2న ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశాలు డిసెంబర్ 4న ప్రారంభమై డిసెంబర్ 22న ముగుస్తాయి. సమావేశం ప్రారంభానికి ఒక రోజు ముందు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. కానీ డిసెంబర్ 3న ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఓట్ల లెక్కింపు కారణంగా ఈసారి అది ఒక రోజు ముందుకు అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కీలక బిల్లులను ఆమోదించడానికి ప్రభుత్వం ఆసక్తిగా ఉంది. టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రాపై వచ్చిన

మిగతా 2లో



"క్యాష్ ఫర్ క్వైరీ" ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదికను లోక్‌సభ సెషన్‌లో ప్రవేశపెట్టనున్నారు. ప్యానెల్ సిఫారసు

# కాంగ్రెసోళ్లది... దళారీ రాజ్యమే..!

### ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్




వేములవాడ- ప్రభాత సూర్యుడు

తెలంగాణలో మల్ల అధికారంలో కాంగ్రెస్ వస్తే దళారి రాజ్యం అవుతుందని, ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు అధికారంలో ఉండి ఆగం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఆదివారం వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యఅతిగా సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ వేములవాడ చాలా చైతన్యవంతమైన మేధావులు ఉన్న ప్రాంతం అని కొనియాడారు. 75 ఏండ్లలో లో స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణితి రావాల్సి ఉంది ప్రజాస్వామ్య పద్ధతిలో పరిణితి వచ్చిన దేశమే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజు ఏదో రత్నం ఏదో మీరే నిర్ణయించుకొని సరైన టిఆర్ఎస్

మిగతా 2లో

### దేశవ్యాప్తంగా

## మహాపడావ్..!

### గొంతెత్తిన కార్మిక, కర్షకలోకం



న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

దేశంలో కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా మహాపడావ్ నిర్వహించారు. మోడీ సర్కార్ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం), వ్యవసాయ కార్మిక సంఘాలు సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించ తలపెట్టిన మహా పడావ్ ఆదివారం రాష్ట్ర రాజధానుల్లో రాజ్ భవన్ల ముందు ప్రారంభమైంది. దేశమంతటా ఆయా రాష్ట్రాలకు చెందిన రైతులు, కార్మికులు ముఖ్యంగా మహిళలు, యువకులు పెద్దసంఖ్యలో భాగస్వాములయ్యారు. నేడు, రేపు (సోమవారం, మంగళవారం) కూడా మహాపడావ్ కొనసాగనుంది.. ఎస్కే ఎం, సెంట్రల్ ట్రేడ్ యూనియన్‌లు, ఫెడరేషన్‌లకు చెందిన నాయకులు ఆయా రాష్ట్రాల రాజధానులలో జరిగిన మహాపడావ్‌ల్లో పాల్గొన్నారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే..**

మహాపడావ్ లో "ప్రధాన డిమాండ్లలో అన్ని పంటలకు

మిగతా 2లో

### యూపీలో అదానీ గ్రూపునకు చెందిన
## గోదాంలో భారీ
# అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్రాలకు రవాణా చేస్తారు. అగ్నిప్రమాదం కారణంగా నెయ్యి, నూనె డబ్బాలు పెద్ద శబ్దంతో విస్ఫోటనం చెందడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. గత అర్ధరాత్రి నుంచి మొదలైన మంటలు క్రమంగా గోదాం మొత్తానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ 12 ఫైరింజన్లను రంగంలోకి దింపింది. పొరుగు జిల్లాల నుంచి కూడా ఫైరింజన్లను, అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు. మంటల కారణంగా తీవ్రస్థాయిలో పొగ రావడంతో స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఈ గోదాంలో తీవ్రస్థాయిలో ఆస్తి నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు.

## ఎన్నికల విధుల్లో 2.5 లక్షల ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)
బరిలో ఉన్నారని.. 2.5 లక్షల ఉద్యోగులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారని వెల్లడించారు. 45 వేల మంది తెలంగాణ పోలీసులు, 23500 హోమ్ గార్డ్స్ ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నారని వెల్లడించారు. 3000 మంది ఎక్సైజ్ పోలీసులు, 50వేల మంది టీఎస్పీఎస్సీ వాళ్ళు విధుల్లో ఉంటారని వెల్లడించారు. వీటితో పాటు కేంద్ర బలగాలు విధుల్లో ఉండనున్నట్లు చెప్పారు. ప్రతి పోలీస్ స్టేషన్లో వీల్ చైర్స్ అందుబాటులో ఉంటాయని.. బ్రెయిలీలో కూడా బ్యాలెట్ ప్రింటింగ్ చేశామన్నారు. 190 కేంద్రా కంపెనీల బలగాలు తెలంగాణలో విధులు విధుల్లో ఉండనున్నాయని తెలిపారు. 74 కంపెనీల కేంద్ర బలగాలు తెలంగాణకు రానున్నాయి. రాష్ట్రంలో ఎన్నికలకు 48 గంటల ముందు 144 సెక్షన్ ఉంటుందని.. ఎవ్వరూ కూడా డోర్ టు డోర్ ప్రచారం చేయకూడదని తెలిపారు. ఇతర నియోజకవర్గాల నుంచి ప్రచారానికి వచ్చిన వాళ్లు 28వ తేదీ సాయంత్రం వెళ్ళిపోవాలనీ సూచించారు.

## డిసెంబర్ 2న అఖిలపక్ష సమావేశం

(మొదటి పేజీ తరువాయి)
చేసిన బహిష్కరణ అమలులోకి రాకముందే సభ నివేదికను ఆమోదించాల్సి ఉంటుంది. ఐపీసీ, సీఆర్పీసీ, ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో మూడు కీలక బిల్లులను సెషన్‌లో పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఎందుకంటే హౌమ్‌పై స్టాండింగ్ కమిటీ ఇప్పటికే మూడు నివేదికలను ఇటీవల ఆమోదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన మరో కీలక బిల్లు పార్లమెంటులో పెండింగ్‌లో ఉంది. వర్షాకాల సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టినప్పటికీ ప్రతిపక్షాలు, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ల నిరసనల మధ్య పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో ఆమోదానికి రాలేదు. ఎందుకంటే ఇది క్యాబినెట్ కార్యదర్శి హౌదాతో సమానంగా సీఈసీ, ఈసీల హౌదాను తీసుకురావాలని కోరుతోంది.

## ప్రజల స్వప్నం కాంగ్రెస్‌తోనే సాకారం కావాలి
### - బహిరంగ సభల్లో రాహుల్



**సంగారెడ్డి- - ప్రభాత సూర్యుడు :** కుటుంబ పాలనలో బానిస బతుకులకు చరమగీతం పాడి, గడీల కోటలను బద్దలు కొట్టి తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేయబోతున్నట్టు కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలన్నీ ఒక్కటే అనీ.. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభల్లో ఆయన ప్రసంగించారు. దేశంలో నరేంద్ర మోడీ విద్వేషాలను రెచ్చగొడుతున్నారన్నారు. కేంద్రంలో బీజేపీకి బీఆర్ఎస్, ఎంఐఎంలు సపోర్ట్ చేస్తున్నాయని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వానికి మోడీ అండగా ఉంటున్నారని ఆరోపించారు. అసోం, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎంఐఎం పార్టీకి అభ్యర్థులు లేకున్నా.. బీజేపీ వారికి అభ్యర్థులను ఇచ్చి పోటీకి ప్రోత్సహిస్తున్నదన్నారు. తెలంగాణలో అవినీతి ప్రభుత్వానికి, ప్రజలకు ఈ ఎన్నికల యుద్ధం జరుగుతోందని చెప్పారు. కాంగ్రెస్ తెలంగాణను ఇచ్చిందని, తెలంగాణలో ప్రతి ఒక్కటీ తెచ్చిందని చెప్పారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే జప్తు చేసి ప్రభుత్వానికి అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ధరణితో పేదల భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. నిరుద్యోగ యువతను ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీ హామీలను అధికారంలోకి రాగానే నెరవేరుస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, దేశంలోనూ తమ ప్రభుత్వం ఏర్పడటానికి ఇక్కడి నుంచే నాంది పలుకుతున్నామని చెప్పారు.

# తిరుమలకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)
ఏర్పాట్లు చేశారు. సోమవారం ఉదయం 10.20 గంటలకు శ్రీవారిని ప్రధాని దర్శించుకుంటారు. దాదాపు అరగంటపాటు శ్రీవారి ప్రత్యేక పూజల్లో పాల్గంటారు. అనంతరం 12 గంటలకు తిరుపతి ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక నావికాదళ విమానంలో బయలుదేరి తెలంగాణ వెళ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గననున్నారు. తిరుమల రచన గెస్ట్ హౌస్ వద్ద ప్రధానికి స్వాగతం పలికిన వారిలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీకి స్వాగతం పలకడానికి ఆదివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి, ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి డిప్యూటీ సిఎం నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,హెు టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి,హెుఎంపిలు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,హెు డాక్టర్ గురుమూర్తి, రెడ్డెప్ప, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. సిపిఎం, సిపిఐ నాయకుల అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలుప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తిరుమలకు వస్తున్న సందర్భంగా ఆదివారం ఉదయం నుంచే పోలీసులు పలువురు సిపిఎం, సిపిఐ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారు. పలువురిని గృహ నిర్బంధంలో ఉంచారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజును హౌస్ అరెస్ట్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి వెంట షాడో పార్టీని ఏర్పాటు చేశారు. డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులు ఎం.నరేంద్ర తదితరులను సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్బంధించారు. తిరుచానూరులో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సుమన్‌ను, అలిపిరిలో ఆర్.లక్ష్మిని గృహనిర్బంధంలో ఉంచారు. వెంకటగిరిలో చెంగయ్యను, పుత్తూరులో వెంకటేశును, బుచ్చినాయుడు కండ్రిగలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్యను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సిపిఎం ఖండనసిపిఎం, సిపిఐ తదితర వామపక్ష నాయకుల అక్రమ నిర్బంధాన్ని, అరెస్టులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. న్యాయం కోసం ప్రజల తరుపున పోరాడుతున్న వారిని గృహనిర్బంధాలు, అరెస్టులు చేసి నిరసనలను అణచివేయడం గర్హనీయమని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మాటతప్పి తిరుపతిని అవిత్రం చేశారని విమర్శించారు. నిర్బంధాలకు స్వస్తి చెప్పి రాష్ట్ర హక్కుల కోసం పోరాడేందుకు ముందుకు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెసోళ్లది దళారీ రాజ్యమే..!

(మొదటి పేజీ తరువాయి)
బలపరిచిన చెలిమెడ లక్ష్మీనరసింహారావు గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు ఎన్నికలు రావడం సాధారణం ప్రతి పార్టీ నుండి ఒకరు పోటీ చేస్తారు కానీ ఎవరు ఎవరికి ఏం చేస్తారనేది తెలుసు కోవాలని సూచించారు. ఎన్నికల పూర్తికాకాని అంతా అయిపో యింది అనుకుంటారు కానీ అసలు కథ ఇక్కడే మొదలవుతుంది వేములవాడ గెలిచిన అభ్యర్థి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది అని తెలిపారు. ఓటు వజ్రాయుధం ఐదేళ్ల వేములవాడ భవిష్యత్తును నిర్ణయి స్తుంది అది మీరే నిర్ణయించుకోవాలని వెల్లడించారు. నాకు ఈ ప్రాంతంతో అనుబంధం ఉంది. రమేష్ బాబు గొప్ప విలువలు ఉన్న వ్యక్తి కోర్టు కేసుల వల్ల అభ్యర్థిని మార్చడం జరిగింది తప్ప మరో వేరే ఉద్దేశం లేదని అన్నారు. ప్రజల కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని తెలిపారు. ఉన్న తెలంగాణ ను ఊడ గొట్టింది కాంగ్రెస్ పార్టీ దాదాపు 50 సంవత్సరాలు గోసపడ్డామని తెలి పారు. అనేకమంది విద్యార్థులు బలిదానాలు తర్వాత సకలజనుల సమ్మె మొదలుపెట్టి కెసిఆర్ సచ్చినో తెలంగాణ వచ్చుడు అనే ఉద్యమం చేస్తే తెలంగాణను సాధించుకున్నామని వెల్లడించారు. 50 ఏళ్లు కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి 10 ఏళ్లలోని టిఆర్ఎస్ పాలనలో చేసి చూపించామని అన్నారు. డాక్టర్ జి ఆర్ రెడ్డి హుజురాబాద్ బీహార్ నుండి పిలిపించి సంక్షేమ పథకాల విహారచన చేశాం పేదవాళ్లకు కనీస రెండు పూటల తిండి తినేలా పింఛన్లు మంజూరు చేశామనివెల్లడించారు. మరోసారి అధికారంలోకి వస్తే రెండు వేల పంచెను 5000 రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చారు. వేములవాడలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేశాం, అమ్మఒడి వాహనాలు పెట్టే ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగు చేసి మత శిశువు మరణాలు తగ్గించామని తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత ఉద్దీపన ఇస్తున్నాం రైతుబంధు స్టార్ట్ చేసింది కేసీఆర్ అని తెలిపారు రైతు బీమా ఇస్తున్న 7500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు కష్టం లేకుండా చేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటున్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ ఎందుకు వచ్చింది.. రెండు రూపాయల కిలో బియ్యం ఎందుకు ఇచ్చింది.. ఇందిరమ్మ రాజమ్మలో ఆకలి కేకలే అని తెలిపారు. లక్ష్మీ నరసింహ గెలిస్తే రైతుబంధు 15000 చేస్తాం రేవంత్ రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలు అంటున్నారు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి మా రాష్ట్రంలో ఐదు గంటలు ఇస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి రద్దుచేసి భూమాత అనే పోర్టల్ పెడతామంటున్నారు అదిభూ మాతనా. భూ మేతనా మీరే అర్థం చేసుకొని మెదలాలని అన్నారు. ధరణి రద్దు అయితే దళారీలు పెరుగుతారు, ఈ విషయం మీద గ్రామాలలో చర్చ చేయండి అని సూచించారు. కలికోట సూరమ్మ చెరువు పనులు పూర్తి చేస్తాం, రాజనాలయాన్ని ఇప్పటికే అభివృద్ధి చేసుకున్నాం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకుందాం. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లేవారు ఇప్పుడు పరిస్థితి మారిందని, ఎవరో ఏడ్చాడు, తూడ్చాడు అంటే ఓట్లు వేస్తే తర్వాత మనం ఏడవాలని, అభివృద్ధి చూసి ఓటు వేయండి అని తెలిపారు. లక్ష్మీ నరసింహారావు యువకుడు వేములవాడ ముఖచిత్రాన్ని కచ్చితంగా మారుస్తాడు అభివృద్ధి చేస్తాడని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్, సిట్టింగ్ ఎమ్మెల్యే రమేష్ బాబు, వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసిం హారావు, మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమా, రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్పర్సన్ అరుణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు విశ్రాంతినిద్దాం..!

(మొదటి పేజీ తరువాయి)
పేరిట ఈ రెండు కుటంబాలు స్కాంలు చేస్తున్నాయని ఆరోపించారు. సోనియాగాంధీ, కేసీఆర్ కుటుంబాల స్కాంలపై విచారణ జరుగుతోందని, మొబైల్ మార్చినంత మాత్రాన మోసాలు బయటకు రాకుండా ఉండవన్నారు. కొందరు బెయిల్‌పై బయట తిరుగుతున్నారని, బీజేపీ ప్రభుత్వం రాగానే వారిని జైల్‌కు పంపడం మోడీ గ్యారంటీ అని అన్నారు. గజ్వేల్‌లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై ఓడిపోతాననే కేసీఆర్ మరో నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీకి ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని ప్రజలను కోరారు. బీజేపీ అభ్యర్థులు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, నంధీశ్వర్‌గౌడ్, మురళీదర్‌యాదవ్, పంజా విజరుకుమార్, రాజు ముదిరాజ్, దేవి శ్రీకాంత్‌రెడ్డి తూప్రాన్ సభలో పాల్గొన్నారు.
తెలంగాణ ప్రభుత్వం పేదల భూములు లాక్కొనేందుకే ధరణి తీసుకొచ్చిందని భూమాఫియాకు పాల్పడుతోందని ప్రధాని ఆరోపించారు. తెలంగాణలో వేల కోట్ల సాగునీటి కుంభకోణం జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ సుల్తాను పాలన సాగిస్తే.. బీఆర్ఎస్ నిజాం పాలనను తలపిస్తోందని తెలిపారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. బీజేపీ అధికారంలోకి రాగానే పెట్రోల్ ధరలు తగ్గిస్తామని హామీనిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేశామన్నారు. 2024లోనూ కేంద్రంలో తమ ప్రభుత్వమే వస్తుందన్నారు.

# దేశవ్యాప్తంగా మహాపడావ్..!

(మొదటి పేజీ తరువాయి)
సి2o50 శాతంతో కూడిన ఎంఎస్పీతో సేకరణకు చట్టబద్ధంగా హామీ ఇవ్వాలి. అన్ని రైతు కుటుంబాలకు సమగ్ర రుణమాఫీ చేయాలి. విద్యుత్ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలి. నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి. కనీస వేతనం నెలకు రూ. 26,000 ఇవ్వాలి. నిరుద్యోగాన్ని నిర్మూలించాలి. ఉపాధిని ప్రాథమిక హక్కుగా అమలు చేయాలి. రూ.600 రోజువారీ వేతనంతో ఏడాదికి 200 రోజుల ఉద్యోగంతో ఉపాధి హామీని బలోపేతం చేయాలి. ప్రభుత్వ రంగ యూనిట్ల ప్రయివేటీకరణను ఆపాలి. ధరల పెరుగుదలను అదుపు చేయాలి. లఖింపూర్ ఖేరీ రైతుల హత్యకు ప్రధాన కుట్రదారుడు కేంద్ర హౌంశాఖ సహాయ మంత్రి అజరు కుమార్ మిశ్రాను తొలగించాలి. ప్రాసిక్యూట్ చేయాలి" వంటి డిమాండ్లను కార్మికులు, రైతులు లేవనెత్తారు.
దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర రాజధానుల్లో గవర్నర్ కార్యాలయాల వద్ద మహా పడావ్ కొనసాగింది. హర్యానా, పంజాబ్ రాజధాని చండీగఢ్, పంచకుల, హిమాచల్ ప్రదేశ్ రాజధాని సిమ్లా, ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రా డూన్, జమ్ము కాశ్మీర్ రాజధాని శ్రీనగర్, ఉత్తర ప్రదేశ్ రాజధాని లక్నో, బీహార్ రాజధాని పాట్నా, జార?ండ్ రాజధాని రాంచీ, పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతా, అసోం రాజధాని గౌహతి, ఒడిశా రాజధాని భువనేశ్వర్, ఆంధ్రప్రదేశ్ రాజధాని విజయవాడ, తమిళనాడు రాజధాని చెన్నై, కర్నాటక రాజధాని బెంగుళూరు, కేరళ రాజధాని తిరువనంతపురంతో సహా



రాష్ట్ర రాజధానులలో చారిత్రాత్మకమైన ఆందోళనలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు భాగస్వామ్యులయ్యారు.

**మోడీ విధానాలపై కనెర్ర**

మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై నేతలు మండిపడ్డారు. ఈ పోరాటం కార్పొరేట్, మతోన్మాద బంధాన్ని ఓడించడానికి, శ్రమించే ప్రజల ప్రయో జనాలను ముఖ్యంగా రైతులు, కార్మికుల ప్రయోజ నాలను పరిరక్షించడానికి దేశంలో విధాన మార్పును నిర్ధారిస్తుందని అన్నారు. మహాపడావ్ తొలిరోజును విజయవంతం చేసిన కార్మికులు, రైతులందరికీ ఎస్కే ఎం అభినందనలు తెలిపింది. మోడీ ప్రభుత్వం పెత్తనం చేస్తున్న కార్పొరేట్, మతపరమైన ముప్పుల నుంచి దేశాన్ని రక్షించడానికి ఈ మహాపడావ్ చరిత్రలో ఒక సాహసోపేతమైన చర్యగా పేర్కొంది.
హర్యానా, పంజాబ్‌లోని చండీగఢ్ లో ఏఐకేఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే, తమిళనాడులోని చెన్నైలో ఏఐకేఎస్ అధ్యక్షుడు విజ్జూ కృష్ణన్, నేతలు షణ్ముగం, డి. రవీంద్రన్, ఒరిస్సాలోని భువనేశ్వర్ లో ఎఐకెఎస్ ఉపాధ్యక్షులు హన్నన్ మొల్లా, బీహార్‌లోని పాట్నాలో ఎఐకెఎస్ నేతలు బాదల్ సరోజ్, అవదేష్ కుమార్, బినోద్ కుమార్, హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో ఏఐకెఎస్ ఉపాధ్యక్షులు ఇంద్రజిత్ సింగ్, పుష్పేంద్ర త్యాగి, కేరళలోని తిరువనంతపురంలో ఎఐకెఎస్ నేతలు ఎం. విజయకుమార్, వల్సన్ పనోలీ, మహారాష్ట్రలోని ముంబాయిలో అజిత్ నావలే, త్రిపురలోని అగర్తలాలో పబిత్రా కర్, ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో పుష్పేంద్ర త్యాగి, ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో ఏఐకేఎస్ కోశాధికారి పి.కృష్ణప్రసాద్, ముక్తా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రియాంక గాంధీ రాక



**గద్వాల - ప్రభాత సూర్యుడు:** ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సోమవారం గద్వాల, కోస్గిలలో పర్యటించనున్నారు. గద్వాల పట్టణంలోని మేళ చెరువు చౌరస్తాలో నిర్వహించే పార్టీ బహిరంగ సభ కోసం నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. కర్ణాటక మంత్రి బోసురాజు, సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు. పార్టీ పరిశీలకుడు చెన్నకేశవరెడ్డి సరిత క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభకు ప్రియాంక గాంధీతో పాటు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కర్ణాటక మంత్రులు బోసురాజు, సుధాకర్ హాజరవుతారని తెలిపారు. సభకు దాదాపు 75 వేల మంది రానున్నట్లు చెప్పారు. కోస్గిలో ప్రియాంక గాంధీ సభ ఏర్పాట్లను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పరిశీలించారు. సభకు లక్ష మంది హాజరవుతారని తెలిపారు.

### పోలీసులుగా బెదిరించి..
## సామూహిక లైంగిక దాడి



**భోపాల్- ప్రభాత సూర్యుడు:** పోలీసులుగా బెదిరించిన ఇద్దరు వ్యక్తులు రైల్వే స్టేషన్‌లో భర్తతోపాటు ఉన్న మహిళపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని అశోక్ నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 30 ఏళ్ల మహిళ, భర్తతో కలిసి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లేందుకు ముంగవోలి రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. అయితే తాగుడుకు బానిస అయిన మహిళ భర్త మద్యం కోసం స్టేషన్ బయటకు వెళ్లాడు. అతడు ఆలస్యంగా రైల్వే స్టేషన్‌కు తిరిగి వచ్చాడు. దీంతో ఎక్కాల్సిన రైలును ఆ దంపతులు మిస్ అయ్యారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి వేళ ఆ రైల్వే స్టేషన్‌లో ఉన్నారు. కాగా, ఇద్దరు వ్యక్తులు ఆ దంపతుల వద్దకు వచ్చారు. తాము పోలీసులమని చెప్పి బెదిరించారు. వారి టిక్కెట్లు తనిఖీ చేసి వివరాలు అడిగారు. ఆ వ్యక్తులు సివిల్ డ్రెస్‌లో ఉండటంతో ఐడీ కార్డు చూపించాలని వారు అడిగారు. ఈ నేపథ్యంలో మహిళ భర్త, ఆ వ్యక్తుల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఒక వ్యక్తి మహిళ భర్తను అక్కడి నుంచి తీసుకెళ్లాడు. మరో వ్యక్తి మహిళను సమీపంలోని చెట్ల వద్దకు లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం రెండో వ్యక్తి కూడా ఆ మహిళపై అత్యాచారం చేశాడు. బాధితురాలి ఫిర్యాదుతో ప్రభుత్వ రైల్వే పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు.

### అభివృద్ధి జరగాలంటే
## హస్తం గెలవాలి




**కందుకూరు- ప్రభాత సూర్యుడు:** అభివృద్ధి జరగాలంటే.. హస్తం గెలవాలని మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజవర్గంలోని మీర్‌ఖాన్‌పేటలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మాసిటీ ఏర్పాటుతో మహేశ్వరం ప్రాంతం కలుషితమతుందని, దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలున్నాయని చెప్పారు. డిసెంబర్ 9 కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేసి భూములు ఇచ్చిన రైతులకు తిరిగి పట్టాభూములుగా మార్చి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఫార్మాసిటీ ఏర్పాటు కాకముందే బఫర్ జోన్ పేరుతో రైతులకు భూముల ధరలు తగ్గేవిధంగా కుట్ర పన్నినట్లు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామనానరు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ ఒక్కటై రూ.400 ఉన్న సిలిండర్ ధరను రూ.1200 పెంచారని, ఎన్నికల ముందు తగ్గిస్తామనడం ఎంతవరకు సమంజసమన్నారు. కేసీఆర్ రైతులు మృతి చెందాక బీమా ఇస్తే.. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి రాగానే ఎకరానికి రూ. 15 వేలు అందించనున్నట్లు తీన్మార్ మల్లన్న తెలిపినట్లు గుర్తుచేశారు. దీంతో పాటు ఒకే సారి రూ. 2 లక్షల పంట రుణం మాఫీ చేయనున్నట్లు చెప్పారు. వైఎస్సార్ ప్రభుత్వంలో ఒకేసారి రాష్ట్రంలో 16 వేల కోట్లు మాఫీ చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అభయహస్తం డబ్బులను 1300 కోట్లు సీఎం కేసీఆర్ పక్కదారి మళ్లించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో మహిళలకు పావాల వడ్డీ చెల్లిస్తే.. దానిని నామ రూపం లేకుండా చేశారని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. ఈ ఎన్నికల్లో మచ్చలేని నాయకుడు కేఎల్లార్‌ను గెలిపించుకుంటే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యం

## మహిళా సంక్షేమానికి పెద్ద పీట - కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు**

ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సూర్యవంశం కాలనీ, సాయి కుటీర్, మైత్రి కుటీర్, సాయి నగర్ కాలనీ, శాంతినగర్, బ్యాంక్ కాలనీ, సదాశివ ఇంట్లో, మైత్రి సిరిపురం, పెద్ద అంబర్ పేట్ ఓల్డ్ విలేజ్, కుంట్లూరులో ఎన్నికల ప్రచారాన్ని మల్రెడ్డి రంగారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. గత 15 ఏళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి పేర్కొన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పెద్ద అంబర్ పేట్, కుంట్లురులో భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెవుల స్వప్న చిరంజీవి, చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, పొడిచేటి శ్రీనివాస్ గౌడ్, కలీం, గంట లక్ష్మారెడ్డి, సిద్ధంకి కృష్ణారెడ్డి, చల్లూరి మురళీధర్ రెడ్డి, పసుల రాజేందర్, పండుగల జయశ్రీ రాజు, బొర్ర అనురాధ సురేష్, జోర్క గీతా శ్రీరాములు, ఓరుగంటి కొండల్ గౌడ్, చామ కృష్ణారెడ్డి,



చామ రాంరెడ్డి, కందాడి అనుపమ సుప్రసేనారెడ్డి, యాంజాల సంజీవ, గిరి, ఉసిగారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# యువత చట్ట సభల్లో అడుగు పెట్టాలి

## సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ - కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కకు మద్దతుగా ఎన్నికల ప్రచారం

**వీపనగండ్ల- ప్రభాత సూర్యుడు**

రాజకీయాలు మారాలన్నా.. సమాజం బాగుపడాలన్నా.. రాష్ట్రం, దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా.. యువత చట్ట సభల్లో అడుగు పెట్టాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శనివారం వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామంలో కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీషకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమెకు పుష్పగుచ్ఛం ఇచ్చి, అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బర్రెలక్క ధైర్యంగా ముందుకొచ్చి కొల్లాపూర్ నుంచి అసెంబ్లీ



ఎన్నికల బరిలో నిలబడటం గొప్ప సాహసమన్నారు. ఆమెకు అండగా నిలబడిన ప్రతీ ఒక్కరికి అభినందనలు తెలిపారు. మీ బతుకులు మారాలన్నా, దేశం బాగుపడాలన్నా.. ఇప్పుడున్న రాజకీయ విధానాలకు స్వస్తి పలకాలని అన్నారు. అందుకు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. శిరీషను ఆదర్శంగా తీసుకుని, ఎన్నికల్లో అధిక స్థానాల్లో యువత పోటీ చేయాలని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు, బడుగు బలహీన వర్గాలు శిరీషకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈల గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొల్లాపూర్ నియోజక వర్గ సమస్యలపై చట్టసభల్లో చర్చించి, పరిష్కరించే అవకాశం ఆమెకు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

# ఆరుగురు పోలీసులపై సస్పెండ్ వేటు..!

**న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు**

గతేడాది ప్రధాని మోడి పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం ఘటనకు సంబంధించి మరో ఆరుగురు పోలీసులను పంజాబ్ హోంశాఖ సస్పెండ్ చేసింది. సస్పెండ్ అయిన వారిలో ఫిరోజ్‌పూర్ జిల్లా ఎస్పీతోపాటు ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు ఇన్‌స్పెక్టర్, ఎస్సై, ఏఎస్సై ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి రెండు రోజుల క్రితం అప్పటి ఫిరోజ్‌పూర్ (ప్రస్తుతం ఆయన బఠిండా ఎస్పీ) జిల్లా ఎస్పీని సస్పెండ్ చేసింది. దీంతో మొత్తంగా ఏడుగురు పంజాబ్ పోలీసులపై వేటు పడింది. ఏం జరిగిందంటే.. గతేడాది జనవరి 5 న పంజాబ్‌లో ప్రధాని పర్యటించారు. బటిండా విమానాశ్రయంలో దిగిన ఆయన హెలికాప్టర్‌లో హుస్సేనివాలాకు వెళ్లాల్సి ఉంది. కానీ వాతావరణం అనుకూలించకపోవడంతో ప్లాన్ మార్చుకొని రోడ్డు మార్గంలో ప్రయాణించాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ %శా% జోరువానలో రైతన్నలంతా ఫ్లై ఓవర్ ను దిగ్బంధించి నిరసన తెలుపుతున్నారు. అయితే వాతావరణం అనుకూలించలేదని నిర్ణయాన్ని మార్చుకొని ఆ ఫ్లై ఓవర్ పై వచ్చిన ప్రధాని కాన్వాయ్ స్మారక చిహ్నం నుండి 30 కిలోమీటర్ల దూరంలో ఉండగానే అన్నదాతల ఆందోళన చూసి ఆగింది. 20 నిముషాలపాటు కాన్వాయ్ నిలిచింది. ప్రధాని కాన్వాయ్ కు ఆటంకం కలగడం పై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. దీనిపై రాష్ట్రం నుండి తక్షణ నివేదికను కోరింది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. గతేడాది జనవరి 12న సుప్రీంకోర్టు స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేసింది. విచారణ జరిపిన కమిటీ.. పోలీసుల విధి నిర్వహణలో లోపాలున్నట్లు సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించింది. దాని ఆధారంగా పంజాబ్ హోంశాఖ పోలీసు సిబ్బందిపై చర్యలు చేపట్టింది. గతేడాది ప్రధాని మోడి పంజాబ్ పర్యటనలో భద్రతా వైఫల్యం కారణంగా.. మరో ఆరుగురు పోలీసులను పంజాబ్ హోంశాఖ సస్పెండ్ చేసింది.



# సాయుధపోరాట స్ఫూర్తితో కమ్యూనిస్టులకు ఓటేయండి

**యాదాద్రి- - ప్రభాత సూర్యుడు**

సాయుధ తెలంగాణ పోరాట స్ఫూర్తితో అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ అఖిల భారత ప్రధానకార్యదర్శి సీతారాంఏచూరీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విప్లవ చరిత్రను మరవొద్దని హితవు పలికారు. ”రజకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర మనది, మరోసారి ఆ తెగువ ప్రదర్శించాలి, అసెంబ్లీకి ఎర్రజెండా అభ్యర్థులను పంపాలి” అని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) అభ్యర్థులకు ఓటేస్తే, మీకు మీరు ఓటేసుకున్నట్టేనని వ్యాఖ్యానించారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాజ్యాంగాన్ని కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సాయుధ పోరాట అనంతరం 10 వేల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర మన గడ్డకు ఉందని గుర్తు చేశారు. భూసంస్కరణలకు మూలం తెలంగాణ సాయుధ పోరాటమని స్పష్టం చేశారు. ఆదివారం యాదాద్రి-భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి, మునుగోడు, నకిరెకల్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భారీ రోడ్డుషో నిర్వహించారు. దీనికి ఆయా నియోజకవర్గాల నుంచి వేలాది మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏచూరీ మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ నేత రావినారాయణరెడ్డిని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అప్పటి ఎన్నికల్లో పోటీచేసిన రావినారాయణరెడ్డికి భారత తొలి ప్రధాని




నెహ్రు కంటే ఎక్కువ ఓట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల అధికారాలను కాపాడుకోవాలన్నా, గౌరవించాలన్నా మనం చైతన్యవంతులం కావాలని అన్నారు. ప్రజా సమస్యలను శాసనసభలో సమగ్రంగా చర్చించే సత్తా సీపీఐ(ఎం) అభ్యర్థులకే ఉంటుందన్నారు. అసెంబ్లీలో సీపీఎం ఎమ్మెల్యేలు లేని లోటు ఇటీవల సమావేశాలను పరిశీలిస్తే స్పష్టంగా కనిపిస్తున్నదని అభిప్రాయపడ్డారు. మన కోసం మనం ముందుకు రావాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ రాజకీయాలను వ్యాపారంగా మార్చేశాయని విమర్శించారు. ఆ పార్టీలు, వారి నాయకులు ప్రజాసేవ చేస్తున్నారా ? సొంత ప్రయోజనాలు చూసుకుంటున్నారా ? అంటూ ప్రశ్నించారు. గత పదేండ్ల కాలంలో కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కారు కార్పోరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా ప్రజల సొమ్మని గుర్తు చేశారు. రైతుల రుణాలు మాత్రం మాఫీ చేయలేదని విమర్శించారు. ఒక్క శాతంగా ఉన్న ధనికుల కోసం కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని తప్పుబట్టారు. పేదలను నష్టపరుస్తూ, బడాపెట్టుబడిదారులకు లాభం చేకూర్చడాన్ని ఖండించారు. మానవాభివృద్ధి సూచికల్లో భారతదేశం చాలా వెనుకబడిందని చెప్పారు. దేశంలో 70 శాతం యువజనులకు ఉపాధి లేకపోవడం అత్యంత దారుణమని అన్నారు. ఈ దేశానికి కావాల్సింది నేతలు, నాయకులు కాదనీ, విధానాలు, నీతి, నిజాయితి కావాలని చెప్పారు. ఎన్నికలు రాగానే గ్యాస్ ధర గుర్తొంచిందా ? రూ.400 ఉన్న రేటును రూ.1000కి పెంచి, ఎన్నికలు దగ్గరకురాగానే రూ. 200 తగ్గిస్తే సరిపోతుందా అని మోడీ సర్కారును ప్రశ్నించారు. దేశంలోని ఆయా రాష్ట్రాల్లో మెజారిటీ లేకున్నా, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్న దుష్ట చరిత్ర బీజేపీదని చెప్పారు. గోవా, మహారాష్ట్ర, కర్నాటక, మధ్యప్రదేశ్‌తోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో ఈతరహాలోనే బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందన్నారు. కొంతమంది ఎమ్మెల్యేలుగా గెలుస్తారు, అమ్ముడుపోతున్నారని ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించడం ద్వారా అలాంటి రాజకీయాలను తిరస్కరించాలని ప్రజలను కోరారు. తద్వారా రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.

# ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికై కృషి

## స్వతంత్ర అభ్యర్థి వై శ్యాం సుందర్ రెడ్డి


- రైతులకు శాపంగా మారిన ధరణి పై పోరాటం
- నిరుద్యోగ యువత ఉద్యోగాలపై ప్రత్యేక దృష్టి
- ఫోటోగ్రఫీ వృత్తి నుంచి రాజకీయ రంగంలోకి



ఎల్బీనగర్ - ప్రభాత సూర్యుడు : నిరుద్యోగ యువత ఉద్యోగాల పై ప్రత్యేక దృష్టి కేటాయించి, ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి వై శ్యాం సుందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజ కవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి యానాల శ్యాంసుందర్ రెడ్డి ప్రభాత సూర్యుడు దినపత్రిక ప్రత్యేక ప్రతినిధితో మాట్లాడుతూ.. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో స్థిర నివాసం ఏర్పరచుకొని ఉంటున్న తనకు నియోజకవర్గ ప్రజలు సుపరిచితులని, వారితో ఉన్నటువంటి అనుబంధం ఎనలేనిదని గుర్తు చేశారు. వృత్తిరీత్యా ఫోటోగ్రాఫర్ గా స్థానిక ప్రజల్లో తనకు మంచి గుర్తింపు ఉందని, ఆ గుర్తింపుతోనే ఎల్బీనగర్ ప్రజలు తనను ఎమ్మెల్యేగా ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ పరిధిలోని దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా నిరుద్యోగ యువత ఉపాధికై, ధరణిలోని రైతుల సమస్యలపై అసెంబ్లీలో గొంతెత్తి పోరాడుతానని పేర్కొన్నారు. ఫోటో గ్రాఫర్ల సమస్యలను చట్టసభల్లో లేవనెత్తి వారికి ప్రభుత్వం అండగా ఉండేలా ప్రణాళిక చేపడుతామని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం మాత్రమే ఎదిగిందని, రాష్ట్రంలోని నిమ్న వర్గాల ప్రజల జీవితాలు మాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చానని, ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉందని తెలిపారు. నిరుద్యోగ యువతను బిచ్చగాళ్లుగా మార్చారని, పేదల బతుకులు రోడ్డున పడేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు జరగబోయే ఎన్నికల్లో తనకు కేటాయించిన కెమెరా గుర్తుపై ఓటు వేసి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని ఈ సందర్భంగా శ్యాం సుందర్ రెడ్డి కోరారు.

# రోహిత్ గెలుపును ఎవరు అడ్డుకోలేరు

## చిరంజీవులు



చిన్నశంకరంపేట్-ప్రభాత సూర్యుడు : మెదక్ నియోజకవర్గానికి ఓటమి భయంతో ఇప్పటికే రెండుసార్లు ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చారని, మంత్రి హరీష్‌రావు నియోజక వర్గానికి ఇరవై సార్లు వచ్చారని ఇంటింటి ప్రచారంలో భాగంగా శంకరంపేట లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరంజీవి యాదవ్ అన్నారు. పది సంవత్సరాలు వారు తెలంగాణ ను పరిపాలించి అభివృద్ధి చేసింది శూన్యమని వారి మాయ మాటలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సీఎం కేసీఆర్ మెదక్ సభలో కాంగ్రెస్ అభ్యర్థి రోహిత్‌ను దిష్టిబొమ్మ అనడం సరి కాదని మెదక్ నియోజకవర్గ ప్రజలకు పట్టిన దిష్టిని తీసేసి పద్మ దేవేందర్ రెడ్డి ని ఇంటికి పంపించే ప్రజా సేవకుడు అని ఆయన అన్నారు. తరతరాలు తిని కూర్చున్నా తరిగిపోని వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్న పద్మాదేవేందర్ రెడ్డి ఇంకా పదవిపై అతి ఆశపడి ఓట్లు అడగడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలందరూ మైనంపల్లి హనుమంతరావు చేసిన సేవలు గుర్తుంచుకొని తనయుడు రోహిత్ రావును నలపై వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించుకుంటామనీ బండారు చిరంజీవి యాదవ్ అన్నారు.

# ఓటుతో రెండు పార్టీలను ఓడించాలి



కుత్బుల్లాపూర్-ప్రభాత సూర్యుడు: కార్మికులు ఓకే ఓటుతో బిజెపి బిఆర్ఎస్ ను ఓడించాలని వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఏఐసీసీ మెంబర్ డాక్టర్ చింతల యాదగిరి పిలుపునిచ్చారు. నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొలనుహనుమంత్ రెడ్డి విజయం కోసం జీడిమెట్ల పరిశ్రమలలో విస్తృతంగా పర్యటించి కార్మికులను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు . కార్మిక చట్ట వ్యతిరేకి అయిన బిఆర్ఎస్ మరియు బిజెపి పార్టీలను ఓడించి భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య , కార్మిక నాయకులు చింతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి అధికారంలోకి వస్తే


# ఉచిత విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

## బిజెపి అభ్యర్థి దయానంద్ గౌడ్



మంచాల-ప్రభాత సూర్యుడు : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంచాల మండలంలోని ఆగపల్లి, కాగజ్ గట్, జాపాల్, రంగాపూర్, చీదేడ్, దాత్ పల్లి, ఎల్లమ్మతండా, బోడకొండ, కొర్రతండా, సత్యం తాండ, ఆంబోత్ తాండ, లోయపల్లి గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దయానంద్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ల రాకతో బీజేపీ గ్రాఫ్ అనూహ్యంగా పెరిగిపోయిందని, బిజెపి మేనిఫెస్టో చూసిన తర్వాత కొన్ని పార్టీలకు నిద్ర పట్టడం లేదని, మంద కృష్ణ మాదిగ పిలుపుతో ఎస్సి కులాల్లో బిజెపి గడప గడపకు చేరిందని అన్నారు. నియోజకవర్గంలో తమ బాధలు వినేందుకు మంచిరెడ్డి ఒక్కనాడు కూడా రాలేదని ప్రజలు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు బీఆరెస్ దుర్మార్గాల గురించి కథలుగా చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు చూసి వాపును బలుపు అనుకుంటున్నారని అన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఇబ్రహీంపట్నంలో గెలిచేది బిజెపి నే అన్నారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, బిజెపి మండల ఇంచార్జ్ పాండవుల జంగయ్య గౌడ్, ఉపాధ్యక్షులు డా. రాజు, వింజమూరి వెంకట్ రెడ్డి, భాషయ్య, ప్రధానకార్యదర్శి రాజు, దళితమోర్చా ప్రధాన కార్యదర్శి ప్రకాష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రమేష్, యువమోర్చా అధ్యక్షుడు బండి రాజు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొండిగౌరెల్లిలో వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక



యాచారం-ప్రభాత సూర్యుడు

యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తనయుడు బంటి యూత్ ఫోర్స్ ప్రశాంత్ రెడ్డి, యాచారం మండల్ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో మొండి గౌరెల్లి గ్రామం నుండి పలు పార్టీల నుండి కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు.కొప్పుల యాదయ్య టీడీపీ,కట్టెల ప్రవీణ్ బిఎస్ పి,ఎట్టి మహేష్ బి.ఎస్.పి, పి ప్రవీణ్, వి ఉదయ్ కుమార్ ,చేదుర్బావి లింగం, తాంద్ర సాయి,గడ్డమీది వర్ధన్, కట్టెల శ్రీనివాస్, తాంద్ర భాను,కట్టెల బన్నీ, ఎట్టి నవీన్,ఎట్టి అనిల్, ఎట్టి సిద్ధు,ఎట్టి రాజు, చేదురుబావి విష్ణు, బండి మీది వంశీ మాదిగ, బక్కరాం రాజేష్, కట్టెల ప్రకాష్ ,జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలు నాయకులు పార్టీ మొండి గౌరెల్లి గ్రామ సర్పంచ్ బండి మీది కృష్ణ మాదిగ గ్రామ అధ్యక్షులు కట్టల కృష్ణయ్య మండల్ నాయకులు తాంద్ర శివలింగం ఉపాధ్యక్షులు దేరంగుల శ్రీనివాస్. సీనియర్ నాయకులు నక్క బాలరాజ్ ,మస్కూరి స్వామి , గౌరోజు శ్రీనివాస్ చారి ,బెగర్ గణేష్ , గజ్జల కృష్ణ ,వార్డు మెంబర్ కొప్పుల శంకరయ్య , ఎట్టి లింగం ,మండల బాలకృష్ణ ,తాంద్ర కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ చెట్టుపల్లి రాజు, నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమం

## చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి - బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు

అభివృద్ధి, సంక్షేమం అంటేనే బిఆర్ఎస్ పార్టీ అని, బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని అనాజ్ పూర్, ఉమరా?న్ గూడ, కోహెడ, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కేంద్రంలోని పలు వార్డులలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు పెద్ద కొడుకులాగా ఉన్నాడని అన్నారు. మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి సారించి అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. అభివృద్ధి అంటేనే బిఆర్ఎస్ పార్టీ అనేలా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలబెట్టారని కొని యాడారు. అభివృద్ధి జరగాలంటే మళ్ళీ అధికారంలోకి బిఆర్ఎస్ పార్టీని రావాలని, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి మళ్లీ ఒకసారి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే తనను ఆశీర్వదించాలని కోరారు. సీనియర్ నాయకులు దండెం రామ్ రెడ్డి, అనాజ్ పూర్ సర్పంచ్ కావాలి రంగయ్య, ఎంపీటీసీ రాచపాక లావణ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏళ్ల విజయభాస్కర్ రెడ్డి, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు కంచర్ల సత్యనారాయణ రెడ్డి, పిల్లి నగేష్ యాదవ్, దేశారం బాలకృష్ణ, వడ్డేపల్లి విజేందర్ రెడ్డి, చెరుకూరి జగన్, మహమ్మద్ అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి రెండు చోట్లా ఓటమి ఖాయం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



వీర్నపల్లి-ప్రభాత సూర్యుడు: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు మొదలవుతాయి.. రేవంత్‌రెడ్డికి రెండు చోట్లా ఓటమి ఖాయం.. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే జనవరిలో కొత్త రేషన్ కార్డులు ఇస్తాం.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ జిల్లా నర్సాపూర్, సిరిసిల్ల నియోజకవర్గంలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట మండలాల్లో రోడ్ షోల్లో ఆయన ప్రసంగించారు. 2014 కంటే ముందు కరెంటు కోసం ఎన్నో కష్టాలు పడ్డామని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కష్టాలు తొలగిపోయాయని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓట్ల కోసం డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామన్న ప్రధానమంత్రి మోడీ మాటలు ఎక్కడా అని ప్రశ్నించారు. రైతుబంధు దుబారా అన్న రేవంత్‌రెడ్డి మాటలను అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణకు నష్టం చేసిన వాళ్లు ఇప్పుడు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగుతున్నారని, అలాంటి వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే అసైన్డ్ భూములను పట్టా భూములుగా మారుస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జోన్‌లో ఉన్న నర్సాపూర్‌ను చార్మినార్ జోన్‌లోకి మారుస్తామన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215